జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు పటిష్టంగా నిర్వహించాలి

కలెక్టర్ డా ఏ మల్లికార్జున

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున సంబంధిత శాఖల అధికా రులను ఆదేశించారు. బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంపై జిల్లా వైద్యాధికారులు, జీవీఎంసీ జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఈనెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తారని, ఇందుకు సంబంధించి వాలంటీర్లు ఇంటింటి సర్వే వంద శాతం తప్పక పూర్తి చేయాలన్నారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి వైద్యులు, సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా పటిష్ట నిర్వహణకు కృషి చేయాలన్నారు. ఈ వెబెక్స్ సమీక్షా సమావేశంలో డీఎంహెచ్ఓ జగదీశ్వరరావు, ఏఎంసీ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, డిసిహెచ్ఎస్ డా రమేష్ కిషోర్, జీవీఎంసీ జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు తగ్గించాలి - స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలి

విశాలాంధ్ర - విశాఖ: వేసవి గడిచినా విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని, ప్రతినెలా ఛార్జీలు పెరిగిపోతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు విమర్శించారు. వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం విశాఖలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించి మాట్లా డారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గి స్తామని, 200 యూనిట్ల వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని మాట ఇచ్చి వైసీపీ నమ్మకద్రోహం చేసిందని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలని ఆలోచిస్తుందని, రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని, అదానీ తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టును కట్టబెట్టారని తెలిపారు. గతంలో వాడుకున్న కరెంటుకు తదుపరి భారం వేసే విధానాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలని అన్నారు. ఈ నిరసనలో సీపీఐ, సీపీఎం నాయకులు ఆర్‌కెఎస్‌వి కుమార్, కె.సత్యనారాయణ, వై.రాజు, పి.చంద్రశేఖర్, ఎం.కృష్ణారావు, సిఎన్ క్షేత్రపాల్, లక్ష్మణరావు, జి.రాంబాబు, ఎం.సుబ్బారావు, జిఎస్‌జె అచ్యుతరావు, కె.సత్యాంజనేయ, బి.ఈశ్వరమ్మ, ఎండి బేగం, రమణి, వనజాక్షి, కుమారి, దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రాధాకృష్ణమూర్తికి అందజేశారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: వేసవి గడిచినా విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని, ప్రతినెల చార్జీలు పెరిగిపోతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఆరోపించారు. సీపీఐ, సీపీఎం (వామపక్ష పార్టీల) రాష్ట్రస్థాయి పిలుపులో భాగంగా బుధవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం, ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, అదనపు డిపాజిట్లు ఇలా రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొడుతుందన్నారు. అదాని తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టును కట్టబెట్టారని అన్నారు. ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించే ప్రీపెయిడ్ విధానం ప్రవేశపెడుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్లకయ్యే వేలాది రూపాయలు వినియోగదారులే భరించాలన్నారు. రాత్రిపూట వినియోగించుకునే కరెంటుకు అదనపు బిల్లులు వేసే ప్రమాదకర విధానం తీసుకొస్తున్నారని అన్నారు. 2000 సంవత్సరంలో వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడా రన్నారు. ప్రజలు తిరస్కరించిన ప్రపంచ బ్యాంకు సంస్కరణలను నేడు కేంద్ర ప్రభుత్వం పేరుతో రాష్ట్ర సర్కార్ అమలు చేస్తోందన్నారు. తక్షణం విద్యుత్ భారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఆపాలని, ప్రమా దకరమైన విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సన్యాసిరావు, రెడ్డిపల్లి అప్పలరాజు, జి.గురుబాబు, వైఎన్ భద్రం, చెల్లూరు నాగరాజు, తాకాసి వెంకటేశ్వర్లు, వియ్యపు రాజు, కన్నబాబు, కాసుబాబు, కొరిబిల్లి శంకర్రావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బూసి పరమేశ్వరి, లక్ష్మి, కనక, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రూత్తల శంక ర్రావు, నేమా నాయుడు బాబు, గంట శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - అనంతగిరి: వైసీపీ ప్రభుత్వంతోనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేగబోయిన స్వామి అన్నారు. మండలంలో గల సారువాణిపాలెం వంతెనను చిలకల గడ్డ, కాశీపట్నం ఎంపీటీసీ సభ్యులు మిథుల సన్యాసిలతో కలిసి పరిశీలించారు. వైసీపీతోనే అభివృద్ధి సాధ్యమని దీనికి ఇటువంటి వంతెనలే నిదర్శమని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించినప్పుడే అభివృద్ధి సాధ్యపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిలకలగడ్డ సర్పంచ్ అప్పారావు, కొర్ర సూర్యనారాయణ, బాడం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములు, సామాజిక న్యాయం, ఉపాధి సాధన కోసం ఉద్యమించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు

విశాలాంధ్ర - గొలుగొండ: సాగు భూములు, సామాజిక న్యాయం ,ఉపాధి సాధన కోసం ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు అన్నారు. బాపట్లలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో ఆయన మాట్లాడారు. మహాసభల్లో పలు విషయాలతో పాటు ఈ విషయాలను కూడా చర్చించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

కోరి ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - పరవాడ: జేఎన్ ఫార్మాసిటీలోని కోరి ఆర్గానిక్ కంపెనీ ప్రమాదంపై సమగ్రమైన విచారణ జరిపించి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఫార్మా సిటీలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి మాట్లాడారు. భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదం చోటు చేసుకుని కింతాడ్ రాజారావు అనే కార్మికుడు మృతి చెందాడన్నారు. మృతుడు కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి అప్పలరాజు, రమణ, గొల్లవిల్లి చిట్టిబాబు, ముసలినాయుడు, పి.శేషు, జి.పెంటావు జె.బాబురావు, పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న హుండి ఆదాయం రూ.2.01 కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనృసింహ స్వామివారి హుండీ ఆదాయం రూ.2,01,87,656/- లభించింది. ఈ ఆదాయం 35 రోజులకుగాను భక్తులు స్వామివారికి ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నట్టు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు. హుండి లెక్కింపులో దేవస్థానం పాలకమండలి సభ్యులు, సిబ్బందితో, గ్రూప్ టెంపుల్స్ ఈవో సూర్యనారాయణమూర్తి, ఇన్‌స్పెక్టర్ వసంతు, శ్రీహరి, శ్రీవారి సేవా సంస్థలు పాల్గొన్నాయి.

వినాయక నిమజ్జనోత్సవం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల ఏనుగు రాయి పంచాయతీ పరిధిలో గల జంగం సరియా, బోడిపుట్, మజ్జిగూడ గ్రామస్తుల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవం జరిగింది. చివరి రోజు భారీ దింసా నృత్యాలతో డిజె సౌండ్ సిస్టంలతో మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద భారీ ఊరేగింపుగా తరలివచ్చారు. వినాయకుని నవరాత్రుల సందర్భంగా వాలీబాల్ ఆటల పోటీలు, దింసా నృత్యాలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి నాలుగు రోడ్ల కూడలి వద్ద బహుమతులను అందజేశారు. సిద్ది వినాయక లడ్డును మండల కేంద్రం చెందిన ఎలక్ట్రానిక్స్ వ్యాపారి లకే వెంకటరమణ 20 కేజీల లడ్డు ప్రసాదాన్ని 20వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, సర్పంచ్ నర్సింగారావు, ఉత్సవ కమిటీ సభ్యులు బి.దామోదరం, మజ్జి అర్జున్, బలరాం, సీత రామ్, మోహన్ బాలారం, నాగార్జున, చిన్ని బాబు, సీతరం, బొల్లిబాబు, గాశిరం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు శిర్లపాలెం విద్యార్థిని వాగ్దేవి

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఆనందపురం మండలం శిర్లపాలెం జడ్పీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని పోతల వాగ్దేవి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి.సత్యం తెలిపారు. ఇటీవల ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో ముండల స్థాయిలో జరిగిన ఖో-ఖో పోటీలలో సిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానం సాధించి భీమిలి నియోజకవర్గం స్థాయిలో జరిగిన పోటీలలో కూడా ప్రథమ స్థానం సాధించి ఈనెల 25న లంకెలపాలెం జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. వాగ్దేవిని వ్యాయామ ఉపాధ్యాయులు బి.సత్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయని జి.శారద, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బి.పైడినాయడు, సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సినగం అప్పలరాజు అభినందించారు.

పారదర్శకంగా అంగన్వాడి పోస్టుల ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన మౌఖిక పరీక్షలు అత్యంత పారదర్శకంగా జరుగుతున్నాయని పాడేరు ఐటీడీఏ పీఓ వి.అభిషేక్ తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని పది మండలాలలో ఖాళీగా ఉన్న 30 అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు 106 దరఖాస్తులు రాగా కొన్ని కారణములతో ఏడు దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయన్నారు. కాగా 99 దరఖాస్తులు పరిశీలించి పూర్తి స్థాయిలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూ నిర్వహణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సి. జమాల్ బాషా, ఐసిడిఎస్. సిడిపిఒ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అభ్యర్థనపై కలెక్టర్ సానుకూల స్పందన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలని విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ గౌరవాధ్యక్షుడు కె.రాఘవేంద్ర రెడ్డి, అధ్యక్షులు బి.రవికాంత్ కోరారు. జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునకు ఈ మేరకు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ 2006 నుంచి 2023 వరకు అక్రెడిటేషన్ కలిగిన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలివ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సలహాదారు పి.సత్య నారాయణ, ఉపాధ్యక్షులు కె. పరశురాం, డి.మురళీ కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు ఎస్.అనూరాధ, ఎం.చిట్టి బాబు, బందరు శివ ప్రసాద్, పి.శ్రీనివాస రావు, యు.వి.భాస్కరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పీఏ రావు, బొప్పన రమేశ్, కోశాధికారి ఆలపాటి శరత్ కుమార్, సీనియర్ జర్నలిస్టు ఆర్.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ యంత్రాంగం

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పెదబయలు: మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం కలెక్టర్ కు సమర్పించారు. రికార్డు స్థాయిలో 207 విన్నపాలు సమర్పించటం విశేషం. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్‌తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందులో అధిక శాతం రెవిన్యూ, పంచాయతి రాజ్, రహదారులు, గృహ మంజూరు కోసం దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉంటుందని చెప్పారు. ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ జే. శివశ్రీనివాసు, జిల్లా స్థాయి అధికారులు, పెదబయలు మండల అధికారులు ఎంపీడీవోఎల్ పూర్ణయ్య తాసిల్దార్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లో గోవాడ చక్కెర కర్మాగారం

విశాలాంధ్ర - కె.కోటపాడు: గోవాడ ఫ్యాక్టరీకి చెందిన చెరకు రైతుల బకాయిలు, కార్మికుల వేతనాలకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదని చెరకు రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వేచలపు కాసుబాబు, సీపీఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడుబాబులు విమర్శించారు. బుధవారం వీరిద్దరూ కె.కోటపాడులో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది జూన్ 29న గోవాడలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఫ్యాక్టరీని ఆదుకోవాల్సిందిగా మంత్రులు బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్నాథ్, విప్ కరణం ధర్మశ్రీలను అధికారులు కోరారని అన్నారు. ప్రభుత్వ పరంగా గోవాడ కర్మాగారానికి 25 కోట్ల రూపాయలు సహాయంగా అందిస్తామన్న హామీని మంత్రులు గాలికి వదిలి వేయడం శోచనీయమని అన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి గత క్రషింగ్ సీజన్లో చెరుకు సరఫరా చేసిన రైతులకు ఇప్పటికీ బకాయిలు పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు. ఈ ఏడాది క్రషింగ్ సీజన్ మరో రెండు నెలల్లో ప్రారంభమవుతుందన్నారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్ ధర్మశ్రీలు అధికారంలోకి రాకముందు గోవాడ ఫ్యాక్టరీని ఆధునీకరిస్తామని హామీలు ఇచ్చారన్నారు. లేనిపక్షంలో ఫ్యాక్టరీ ఆవరణలో చెరకు రైతులతో ధర్నా చేపడతామని వీరు హెచ్చరించారు.

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఆందోళన

విశాలాంధ్ర - మల్కాపురం: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం ప్రధాన మార్గంలో నేను సైతం - బాబు కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నారా చంద్ర బాబునాయుడుకి మద్దతుగా ప్రజల చేత సంతకాలు సేకరణ చేసిన అనంతరం మాట్లాడారు. ఈ అరెస్టు కేవలం రాజకీయ కక్ష సాధింపని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా బుధవారం మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పివిజి.కుమార్, సీనియర్ టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు ఆధ్వర్యంలో మాడుగులలో నిరసనగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ కేసుల్లో చంద్రబాబును ఇరికించి జగన్ పైశాచిక ఆనందపడుతున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వద్దాది రంజిత్ వర్మ, సూర్యనారా యణ వర్మ, కాశిబాబు, మరువాడ ఈశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకటరమణ, పూడి శ్రీను, పేరపు అప్పారావు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ రాష్ట్ర టీడీపీ ఆదేశాల మేరకు నియోజవర్గం ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపుతో యలమంచిలి మున్సిపాలిటీ 22వ వార్డు అగ్రహారం గ్రామంలో బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహిం చారు. చంద్రబాబుని అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని ప్రతి ఇంటికి వెళ్లి బాబుతో నేను అనే కరపత్రాన్ని ఇచ్చి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ఎస్.నాగేశ్వరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ బోద్దపు శ్రీనివాసరావు, ఐటీడీపీ పెయ్యల రామకృష్ణ, యూనిట్ ఇన్‌చార్జ్ కరణం రవికుమార్, గుర్రాల రాము, బి.రమణబాబు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: అభివృద్ధి అంటే తెలియని నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర పరిస్థితి ఇలానే ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం అన్నారు. గాజువాక నియోజకవర్గంలో 87వ వార్డు కార్యాలయంలో బుధవారం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో వినూత్నంగా ఆకాశ దీపాలు నింగిలోకి వదిలి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజన్న రాజ్, విజయరామరాజు, సెక్రటరీ సత్తిబాబు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస వర్మ, జీవి రమణ, యార్లగడ్డ శ్రీనివాస్, దానయ్య, శాంతారావు, బి.ప్రకాష్, భాగ్యలక్ష్మి, కల్లేపల్లి అశోక్ వర్మ, జోసెఫ్, బొండా పైడ్రాజు, సూరిబాబు, కె.శ్రీను, జి.రాము, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పాయకరావుపేట పట్టణంలోని నాగరాజుపేటలో టిడిపి నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పల్లా విలియంకేరి, లెక్కల గోవిందు నాయుడు, జూరెడ్డి ప్రసాద్, వీసం మహేష్, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, పిన్నింటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బోయ, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: బోయ, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ స్థానిక గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అడపవలస గ్రామంలో గిరిజనులు బుధవారం నిరసన ఆందోళన చేపట్టారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు టి.సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యా, ఆర్థిక, రాజకీయపరంగా అన్ని రకాలుగా అభివృద్ధి చెంది ఉన్న బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడం సరికాదన్నారు. తక్షణమే బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చిన తీర్మానాన్ని వెంటనే వెనక్కి తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయ కులు సిహెచ్.రమేష్, టి.పాపారావు, టి.నూకరాజు, వి.సురేష్ కుమార్, కె.సితారం పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌కు కిల్లో ధనలక్ష్మి

విశాలాంధ్ర - అరకులోయ: రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థిని కిల్లో ధనలక్ష్మి ఎంపికైనట్లు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో కిల్లో ధనలక్ష్మి రెండవ స్థానం దక్కించుకున్నారన్నారు. అలాగే త్వరలో వరంగల్‌లో జరగబోయే జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ధనలక్ష్మి అరకులోయ మహిళా కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విజయలక్ష్మి, పి.డి. అప్పారావు అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

విశాలాంధ్ర - అరకులోయ: మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలో గల పద్మపురం సచివాలయం -1, సచివాలయం 2లో శిక్షణ అధికారులు సంతోష్, రవికుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలకు బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెట్టేలి సుస్మిత, సచివా లయం కన్వీనర్ షేక్ యాసిన్, ఎంఎల్ఓ రేగం శివ, లోకికుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ సభ్యురాలిగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - జి.మాడుగుల: పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ సభ్యురాలుంగా నియామకం అయ్యారు. రెండోసారి ఈ కమిటీలో తనకు అవకాశం కల్పించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ట్రైబ్స్ వెల్ఫేర్ కమిటీ తొలి సమావేశం చర్చించిందని అన్నారు. కమిటీ అధ్యక్షులు తెల్లం బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ తొలి సమావేశంలో సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, రెడ్డి శాంతి, చెట్టి పాల్గుణ, ఎమ్మెల్సీ రఘురాజు, రాపాక వరప్రసాద్ , తలారి వెంకటరమణ పాల్గొన్నారు. గిరిజనలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండ లంలో ఎం.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఫైర్ ఆఫీసర్ వి.రాజేశ్వరరావు ఆధ్వ ర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిం చారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వారికి వివరించారు. ఈ కార్య క్రమంలో ఫైర్ సిబ్బంది ఎస్.రామారావు, పిఎస్ఎస్. వర్మ, వి.మణికుమార్, ఎస్.వరహాలు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1083/2015

Between :
M/s. Sri Venkatarama Enterprises
Visakhapatnam, Rep. by its Proprietrix Nimmagadda Rukmini Devi ...Plaintiff
And
Bandaru Surya Rao (Died) and others ...Defendants

SUMMONS

To,
Defendant No.5:
Bandaru Hari Priya,
D/o. Late B. Surya Rao, Hindu, aged about 30 years, D.No.49-39-16, NGGO's Colony, Akkayyapalem, Visakhapatnam-530016.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and other reliefs and the matter stands posted to **13-10-2023** for your appearance. You are hereby summoned to appear in the above named Court either in person or by a pleader on **13-10-2023** at **10:30 A.M.** to answer the same failing which the matter will be decided in your absence and disposed of exparte.

(By Order of the Hon'ble Court)
KODURI SREENIVASA RAO & SIVA KUMARI. J
Advocates Visakhapatnam-530013.

క్రైస్తవులకు చంద్రబాబు చేసింది శూన్యం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: గత 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవ సమాజానికి ఏ మేలు చేయలేదని ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు వ్యాఖ్యలను ఖండించారు. గత టిడిపిప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు చేసింది ఏమి లేదని నాలుగున్నర సంవత్సరములు అసలు మైనార్టీ శాఖకు మంత్రిని నియమించలేదని, నంద్యాలలో ఉప ఎన్నిక సందర్భంగా ముస్లింల ఓట్ల కోసం మైనార్టీ శాఖ మంత్రిని ఓడిపోవడానికి ఆరు నెలల ముందు నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏపీ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో నియమించలేక 2019 ఎన్నికలకు ముందు డైరెక్టర్లతో, బోర్డును నియమించకుండా చైర్మన్ ను మాత్రం నియమించి చేతులు దులుపు కొన్న అసమర్ధ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుదన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక మైనార్టీ కి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెంటనే క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించి క్రైస్తవులకు మైనార్టీలకు న్యాయం చేసిన విషయాలను గుర్తు చేశారు. నాలుగు సంవత్సరాల నాలుగు నెలల కాలంలోనే



క్రైస్తవులకు ఎన్నో రకాలుగా మేలు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు గారు అధికారం 14 సంవత్సరాల కాలంలో క్రైస్తవుల సంక్షేమానికి 150 కోట్ల రూపాయలు కూడా ఖర్చు చేయలేదని, అలాంటిది జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగు సంవత్సరముల నాలుగు నెలల కాలంలోనే ఇంతవరకు రమారమి 400 కోట్ల రూపాయలు క్రైస్తవుల సంక్షేమానికి వెచ్చించడం జరిగిందని తెలియజేశారు. కులాలకు అతీతంగా మతాలకతీతంగా ప్రాంతాలకతీతంగా జగన్మోహన్ రెడ్డి గారు ప్రజాస్వామ్యానికి నిలువెత్తు నిదర్శనంగా తన పరిపాలనను అందిస్తూ హిందూ దేవాలయాల్లో పూజారులు, మసీదులలో ఇమాములు, మౌజములతో పాటు క్రైస్తవ సంఘ కాపరులకు కూడా 5000 రూపాయలు గౌరవ వేతనాన్ని ఈ భారత దేశంలో ఎవరూ అందించని విధంగా ఆంధ్రప్రదేశ్లో అందిస్తున్న విషయం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుసుకోవాలని హేతవు పలికారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర- గోపాలపట్నం: నగర పోలిస్ కమీషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు గోపాలపట్నం పోలిసులు గ్రేటర్ విశాఖ 89వ వార్డ్లో వాహన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడానికి మరియు నేరాలు జరగకుండా నిరోధించడానికి, పోలీసులు (క్రైమ్) వాహన తనిఖీ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. గంజాయి, నాటు సారా, ఎన్డీపీ మద్యం అక్రమ రవాణా అరికట్టేందుకు వాహనాలను తనిఖీ చేశారు. గుట్కా, ఖైనీ అక్రమ రవాణా జరగకుండా నేషనల్ హైవే, స్టేట్ హైవే ప్రాంతాల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. పలువురు వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ తనీఖీలు గోపాలపట్నం క్రైమ్ ఎస్.ఐ గోవిందమ్మ అద్వర్యంలో జరిగాయి.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నసమారాధన

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండల కేంద్రంలోని జాగనివీధిలో నవరాత్రి ఉత్సవాలలో భాగముగా వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో బుధవారం బుద్ధి వినాయక కళ్యాణ మండపం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. 2500 మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ శ్రీనాధు శ్రీనివాసరావు, జాగాని శ్రీనివాసరావు, శ్రీనాదు ప్రసాదరావు, శ్రీనాదు జగన్మోహన్, కుక్కర శ్రీధర్, కొట్యాడ నరిన్, జాగాని కామేష్, శ్రీనాదు ప్రసాద్, శ్రీనాదు సుమన్, జాగాని రాజా, జాగాని వెంకన్న తదితరులు ఉదయం నుండి స్వామివారిని దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

విశాలాంధ్ర - అనంతగిరి: అసెంబ్లీలో బోయ వాల్మీకి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గిరిజన ద్రోహిగా వ్యవహరిస్తుందని



విమర్శించారు. గిరిజనులు ముక్తకంఠంతో వ్యతిరేకించినా అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బోయ వాల్మీకి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టారని తెలిపారు. ఇప్పటికైనా వైసిపి పార్టీలో ఉన్న గిరిజన మేధావులు, యువత బైటకు వచ్చి వైసిపి ప్రభుత్వం పై పోరాటం చేయాలని సూచించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే తీర్మానంని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య, నాగేశ్వరరావు, దొన్ను సుబ్బారావు, ఆనంద్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలని ప్రత్యేక పార్థనలు

విశాలాంధ్ర - హుకుంపేట: టిడిపి పార్టీఅధినేత జాతీయ నాయకుడు నారా చంద్రబాబుకు వైసిపి ప్రభుత్వం కుట్రాతో అక్రమంగా అరెస్టు చేయటం సరికాదని మాజీ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం అన్నారు. బుధవారం గూడ గ్రామం లో ఉన్న ఒక చర్చిలో తమ పార్టీ

నేతలతో కలిసి చంద్రబాబునాయుడు త్వరగా బెయిల్ పై విడుదల కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గూడ సర్పంచ్ కంబిడి సరోజిని, టిడిపి నాయకులు జ్ఞాన్ ప్రకాష్, కామేశ్వరరావు, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

89వ వార్డులో అన్నసమారాధన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవిఎంసి 89 వ వార్డు కొత్తపాలెం భగత్ సింగ్ నగర్ లో శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భగత్ సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని వైసిపి జిల్లా కార్యదర్శి, పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ళ పైడిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పైడిరాజును ఘనంగా సత్కరించారు. అలాగే చంద్ర నగర్ లో పరదేశిమాంబ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్న

సమారాధన కార్యక్రమాన్ని పైడిరాజు ప్రారంభించారు. ఆ తర్వాత కొత్తపాలెం జంక్షన్లో ఏర్పాటు చేసిన అన్న సంతర్పన కార్యక్రమాన్నిఆళ్ల పైడిరాజు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో భారీ సంఖ్యలో ప్రజలు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. మరోవైపు నృత్య ప్రదర్శనలు, కోలాటాలు, బాజా బజంత్రీలతో వినాయక నిమజ్జనం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి,

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర - పాయకరావుపేట: అత్తవారింటి వేదింపులు తట్టుకోలేక మండలంలోని పాల్మాన్పేట గ్రామానికి చెందిన గవళ్ల మంగ (29) ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. మంగ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని బయటకు తెలియకుండా బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. కాకినాడ జిల్లా, తుని మండలం, సీతయ్యపేట గ్రామానికి చెందిన మంగకు, పాయకరావుపేట మండలం, పాల్మాన్పేట గ్రామానికి చెందిన గోపితో 11ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. వివాహ సమయంలో రూ.3లక్షలు నగదు, ఇతర లాంఛనాలు మంగ పుట్టింటి వారు పెట్టారు. అయితే వివాహం జరిగిన కొన్నేళ్ల నుంచే కుటుంబంలో వివాదాలు చోటు చేసుకున్నాయి. అత్తవారింటి వేదింపులు తట్టుకోలేక మంగ 5,6 పర్యాయాలు ఆత్మహత్య చేసుకునే ప్రయత్నాలు చేసింది. అలాగే మంగళవారం ఉదయం కూడా ఆత్మహత్య చేసుకుంది. చికిత్స నిమిత్తం తునిలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మంగ మృతి చెందింది. దీంతో గుట్టు చప్పుడు కాకుండా పాల్మాన్పేటలో అంత్యక్రియలు నిర్వహించారు. అయితే మంగ మృతికి గల కారణాలు పూర్తిస్థాయిలో తెలియరాలేదు. మంగ ఆత్మహత్యపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు. మంగ ఆత్మహత్య వెనుక కారణాలపై పోలీసులు దర్యాప్తు నిర్వహించాలని బంధువులు కోరుతున్నారు.

చంద్రబాబు అరెస్టుపై తెదేపా శ్రేణులు రాద్ధాంతం చేయడం తగదు

విశాలాంధ్ర - చింతపల్లి :- తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడిగిన ముత్యం అయితే ఈ కేసులన్నిటికీ జవాబు దారి ఎవరనీ, నిరుద్యోగుల కోసం ఏర్పాటుచేసిన నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన వేల కోట్ల రూపాయల నిధులు ఏమైనట్లని జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. తెదేపా శ్రేణులను ఉద్దేశించి బుధవారం ఆయన స్పందించారు. నిరుద్యోగులకు సంబంధించి వారికి ఉపాధి మార్గాలు చూపించే నైపుణ్యాభివృద్ధి పథకం విషయంలో 13 సంతకాలు ఎవరివని ఆయన ప్రశ్నించారు. కుంభకోణాలకు ప్రతినిధి, స్కాములకు కింగ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాదా, అందరినీ ఎందుకు మభ్య పెట్టాలని చూస్తున్నారన్నారు వైకాపా ప్రభుత్వంలో ఎక్కడా చిన్న మోసం గానీ, లంచాలు గానీ లేవని ఘంటాపదంగా చెప్పగలమన్నారు. కక్ష సాధింపు, అక్రమ అరెస్ట్ అంటూ నిరసన కార్యక్రమాలు చేసే తెదేపా శ్రేణులు చట్టాన్ని న్యాయాన్ని తప్పు పట్టడం వారి యొక్క అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేస్తే నాలుగున్నరేళ్ళలో తెదేపా శ్రేణులతో జైళ్లు నిండి ఉండేవన్నారు. 23 సీట్లు సాధించిన తెదేపాకు ప్రతిపక్షం కూడా లేకుండా చేయగల సత్తా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెదేపాను చూసి భయపడాల్సిన అవసరంలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజారంజక పాలన అందిస్తూ ప్రజల మెప్పు పొందుతున్న వైకాపాకు ప్రజలు మద్దతు ఉన్నంతవరకు తామేవరికీ భయపడమని టిడిపి శ్రేణుల గ్రహించాలన్నారు. చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానమే మోసపూరితమనీ, వెన్నుపోటు విధానమని రానున్న రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైకాపా ప్రభుత్వమే కొనసాగుతుందని, చంద్రబాబు పాపం పండబట్టే కటకటాల పాలయ్యారని తెదేపా శ్రేణులు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి జల్లి సుధాకర్, జిల్లా కార్యదర్శి గుణబాబు, మండల నాయకులు కొత్తపాలెం సచివాలయ కన్వీనర్ బెన్ని బాబు, గణబాబు తదితరులు పాల్గొన్నారు

ఓటర్ల జాబితాలోని సవరణ పక్కాగా చేయాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటి సర్వే పూర్తి చేయటం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన చాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ప్రతివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం ఏర్పాటులో భాగంగా, ఈ రోజు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతి నిధుల దృష్టికి వచ్చిన సమస్యలు తెలియజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. తేది 6-1-2023 నుండి 26-9-2023 నాటికి చేర్పులు 1,43,468 తొలగింపులు 1,23,829, మార్పులు 1,02,471 జరిగాయని తెలియజేశారు. ఎన్నికల కమిషన్ వారు తేదీ 17.10.2023 న ప్రచురించవలసిన ముసాయిదా వాటర్ జాబితాను 27.10.23 మార్చబడినదని తెలిపారు.. ప్రతి వారం ఓటర్ జాబితాలో చేర్పులు, తొలగింపులు, మార్పుల సమాచారాన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేయడంతో పాటు బి ఎల్ వో యాప్ నందు నమోదు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన అర్హులైన వారికి ఓటరు జాబితాలో చేర్చుటకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులకు తలెత్తిన సందేహాలను జిల్లా రెవెన్యూ అధికారి కే మోహన్ రావు నివృత్తి చేసారు. ఈ సమావేశంలో కృష్ణకాంత్ (వైఎస్సార్ సీపీ), ఎస్ సుధాకర్ (కాంగ్రెస్) కెఎం రాజు,ఏ దాలి రాజు (ఆమ్ ఆద్మీ) కే గోపాల్ రెడ్డి(టిడిపి), ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ పాల్ కిరణ్,మూర్తి పాల్గొన్నారు.

ఏలూరులో ఎస్ఎంఎఫ్ జీ గృహశక్తి నూతన శాఖ ఏర్పాటు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అందుబాటు ధరల (సరసమైన) గృహ ఋణ (హౌసింగ్ ఫైనాన్స్) కంపెనీలలో ఒకటైన ఎస్ఎంఎఫ్ జీ గృహశక్తి, ఏలూరులో తమ మొదటి శాఖతో ఆంధ్రప్రదేశ్లో తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది రాష్ట్రంలో సంస్థకు 9వ శాఖ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమంతటా ఈ విస్తరణ, రాష్ట్ర మంతటా వీలైనంత ఎక్కువ మందికి సరసమైన ధరల్లో గృహాలను అందుబాటులోకి తీసుకురావాలనే సంస్థ యొక్క దృఢమైన లక్ష్యం ను ప్రదర్శిస్తుందని ఎస్ఎంఎఫ్ జీ గృహశక్తి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీపక్ పాట్కర్ చెప్పారు. గతంలో ఫుల్లర్టన్ ఇండి యా హెూమ్ ఫైనాన్స్ కంపెనీగా గుర్తింపు పొందిన ఎస్ఎంఎఫ్ జీ గృహశక్తి , తమ విస్తృతమైన అనుభవం, బలమైన పేరెంటేజ్, దేశవ్యాప్తంగా డిస్ట్రిబ్యూషన్ మరియు బలమైన రిస్క్ మేనేజ్మెంట్ ఫ్రేమ్వర్క్తో గృహ, గృహాభివృద్ధి , గృహ నిర్మాణం, గృహ విస్తరణతో పాటుగా తనఖా రుణాలు మరియు మధ్య స్థాయి డెవలపర్లకు కొత్త లేదా పునః విక్రయం వాణిజ్య ఆస్తి, వాణిజ్య ప్లాట్లు మరియు నిర్మాణ ఫైనాన్స్ కోసం రుణాలు సహా విస్తృతమైన రుణాల పోర్ట్ఫోలియోను కలిగి వుందని తెలిపారు.

భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర - ఆనందపురం: చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ అమ్మాయిని ముగ్గురు వ్యక్తులు అతి దారుణంగా అత్యాచారం చేసి హత్య బావిలో పడేశారని, ఈ సంఘటనపై భవ్యశ్రీకి న్యాయం జరగాలంటూ భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకు అనందపురం జంక్షన్ రూరల్ పార్టీ కార్యాలయం ఆనందపురం, భీమిలి, పద్మనాభం, మూడు మండలాలు జనసేన నాయకులు పార్టీ కార్యాలయం వద్ద క్యాండిల్ ప్రదర్శన చేశారు. అనంతరం నాయకులు వీర మహిళలు మాట్లాడుతూ విద్యార్థి భవ్య శ్రీ కుటుంబానికి న్యాయం చేయలేని ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని కనీసం విద్యార్థి మృతికి అసెంబ్లీలో కూడా ఏ శాసనసభ్యులు మాట్లాడకపోవడం

దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు, చందర్రావు,కృష్ణయ్య మజ్జి శ్రీను, పరిమి భువనేశ్వరి, తమ్మిన అప్పలరాజు, తాడివాడ శివకృష్ణ, బొద్దాపు గోవిందు, రాజు,అభి సురేష్, తదితర జనసేన నాయకులు , వీర మహిళలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్యం

విశాలాంధ్ర - పెందుర్తి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జీవీఎంసీ 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష సచివాలయం వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమమ జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి 500 సచివాలయంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ముమ్మన దేముడు హాజరై మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రములో ప్రతీ కుటుంబానికి నాణ్యమైన ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారని,ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ కుటుంబానికి 7 రకాల వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. గురువారం నుండి ప్రారంభ మవుతున్న జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రజలకు అవగాహన కల్పించాలని,సచివాలయం కన్వీనర్లకు, హెల్త్ సెక్రటరీలకు, ఆశా వర్కర్లకు, వాలంటీర్లకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఓ శివ, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జోన్ -8 జేసిఎస్ ఇంచార్జ్ మనలత జోబ్ దాస్ (చిన్ని) సచివాలయం కన్వీనర్లు రావర్తి మాధవరావు, కంచిబోయిన సంతోష్,చిప్పల నాగదీప, అంగటి సూరిబాబు, బొడ్డు దేముడు బాబు, గంట్ల లక్ష్మి, కాళ్ళ సురేష్, నాయకులు మార్కెటింగ్ డైరెక్టర్ అయిత ఎర్రయ్య,దువ్వు అప్పారావు,ఐటిఐ ప్రిన్సిపాల్ ఎమ్.ఈశ్వరరావు, పులమరశెట్టి లక్ష్మణ్, విడిపి ప్రసాద్, భాగ్యలక్ష్మి, సచివాలయం అడ్మిన్స్ సౌజన్య, దివ్య, సచివాలయం హెల్త్ సెక్రటరీలు, ఆశా వర్కర్లు, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - హుకుంపేట: గిరిజన యువతలో అమోఘమైన శక్తి దాగి ఉందని జీసిసి రిటైర్డ్ డిఎం కురసా పార్వతమ్మ అన్నారు. మండలం లో ని గన్నేరుపుట్టు లో ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వ ర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతల కు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. గిరిజన యువకు లలో అమోఘమైన క్రీడా శక్తి దాగుందని వారిని ప్రోత్స హిస్తే గొప్ప ప్రతిభను కనబరిచి, రా ష్ట్రానికే కాకుండా దేశానికి పేరు, ప్ర ఖ్యాతలు తీసుకొస్తారనడంలో ఎటు వంటి సందేహం లేదన్నారు. హుకుం పేట మండలానికి చెందిన యువ మ హిళ క్రికెటర్ వలసనైని రవణి ఇంగ్లాండ్లో జరిగిన అంతర్జాతీయ మ హిళ అంధుల క్రికెట్ లోబంగారు పతాకం సాధించి, ఆల్ రౌండర్ గా నిల వటమే ఇందుకు నిదర్శనం అన్నా రు.చిన్న నంది పుట్టు యువకులు మొదటి స్థానం,పెద్ద నంది పుట్టు యువకులు ద్వితీయ స్థానం లో నిలిచారు. వాలీబాల్ పోటీల్లో గెలు పొందిన యువ క్రీడాకారులకు ప్రో త్సాహక నగదు తో పాటు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ

కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూదుపల్లి కొండలరావు,చీకుమద్దు ల సర్పంచ్ ఎస్ బొంజన్న,దొర, గన్నే రుపుట్టు సర్పంచ్ ఎస్ కృష్ణారావు, ఎస్ బీ ఐ రాష్ట్ర స్థాయి మేనేజర్ కొండలరావు,పాడేరు ఎస్ బీ ఐ మేనే జర్ కిషోర్,ఏకలవ్య ఎఫ్ సీసీ హెడ్ సతీష్, రమేష్,జిల్లా హెడ్ శ్రీనివాస్ ,వాటర్ షెడ్ హెడ్ గంధం శంకర్,ఏఎఫ్ సీసీ జిల్లా కొనుగోలు కేంద్రం హెడ్ నాని,ఎఫ్ సీసీ చైర్మన్ దూసూరు నాగేశ్వరరావు,వైస్ చైర్మ న్ మర్రి సుబ్బారా వు,వాటర్ షెడ్ చై ర్మన్ మర్రి వెంకటరావు,వైస్ చైర్మ న్ గెమ్మెలి బుల్లిబాబు,యువకులు, మ హిళలు, క్రీడాకారు లు తదితరులు అది సంఖ్యలో యువత పాల్గొన్నారు.

30న జిల్లాలో నీతి ఆయోగ్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - రంపచోడవరం: ఈనెల 3వ తేదీన నీతి అయోగ్ పథకం ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మూడు మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్టు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ కమిషనర్ జానకి తెలిపారు. బుధవారం స్థానిక ఐటిడిఏ నుండి నీతి అయోగ అధికారులతో శిశు సంక్షేమ శాఖ కమిషనర్ జానకి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ప్రధానమంత్రి తో అంగన్వాడి కార్యకర్తల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి ప్రోగ్రాం నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని భారత ప్రభుత్వం నీతి అయోగ్ ద్వారా ఆంధ్రప్రదేశ్లోని వివిధ రకాల కు సంబంధించిన 10 శాఖల ద్వారా యాస్ ప్రిన్ బ్లాక్ ప్రోగ్రాం. సంకల్ప సంకల్ప



సత్ హా ప్రోగ్రాం ద్వారా అభివృద్ధి పనులు ఏర్పాటకు ఆంధ్రప్రదేశ్లోని 15 జిల్లాలను ఎంపిక చేశారు అని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వై రామవరం, మారేడుమిల్లి, గంగవరం మండలాలు వీటిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి. సిడిపివోలు ప్రసన్న లక్ష్మి. సంధ్యారాణి. సిహెచ్ లక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుపై తహశీల్దార్ విచారణ

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామానికి చెందిన మళ్ల సీతారత్నం అనే మహిళ భూవివాదంపై స్పందనలో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం తహశీల్దార్ ప్రసాదరావు సర్వే అధికారులతో కలిసి విచారణ చేపట్టారు. ఇరువర్గాలతో మాట్లాడారు. ఈ విచారణలో సర్వేయర్ శ్రీరామ్మూర్తి, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులుగా రొబ్బా శ్రీను

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా రొబ్బా శ్రీను ఎంపికయ్యారు. జిల్లాలో మంచి నాయకత్వాన్ని అందించాలని కోరుతూ అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకి యూనియన్లో కీలకమైన బాధ్యతలు అప్పగించడం హర్షనీయమని మాడుగుల ప్రెస్ క్లబ్ తరఫున అభినందనలు తెలియజేశారు.

పట్టపగలే బంగారం, నగదు చోరీ

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం భీమబోయిన పాలెం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం లాభం లక్ష్మీ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంట్లో ఉన్న పదిన్నర తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.1.10లక్షల నగదు పోయిందని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. నర్సీపట్నం రూరల్ సిఐ రమణయ్య, క్లూస్ టీం సంఘటనా స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు.

మద్యం మత్తులో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మాకవరపాలెం: మద్యం మత్తులో రోడ్డుపై పడి వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేశామని మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ఆయన అందించిన వివరాల మేరకు మండలంలోని రాచపల్లికి చెందిన ఈరెల్ల అప్పారావు(47) మంగళవారం రాత్రి మద్యం మత్తులో రోడ్డుపై వెనుకకు పడటంతో తలకు బలమైన గాయమై మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

టీఎన్టీయూసీ నిరసన

విశాలాంధ్ర - మల్కాపురం: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ సైకో నాయకత్వాన్ని, నిరంకుశత్వం పాలన పై రాష్ట్ర టి ఎన్ టి యు సి అద్యక్షులు గొట్టుముక్కల రఘురామ రాజు పిలుపుమేరకు బుధవారం విశాఖ జిల్లా టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 58వ వార్డు గాజువాక డిపో వద్ద డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహము వద్ద కొవ్వొత్తుల నిరసన చేపట్టారు. దేవర అప్పలరాజు, పశ్చిమ నియోజకవర్గం టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో గల నాలుగు రోడ్ల ప్రధాన కూడలి వద్ద ప్రతిష్టించిన వరసిద్ధి వినాయకుని వద్ద నిర్వహించిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ అన్న సంతర్పణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొని ప్రధాన రహదారి వెంబడి వెళ్లే భక్తులందరికీ వినాయకుని ప్రసాదం స్వీకరించమని అడుగుతూ అందరికి వడ్డించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సమీడ వెంకటపూర్ణిమ, ఎంపిటిసి కొమ్మ రమ, మాజీ జెడ్పిటిసి కోర్ర కాసులమ్మ, టిడిపి మహిళా అధ్యక్షు రాలు సూర్యకాంతం, వైసిపి నాయకులు అనిల్, కమిటీ సభ్యులు దేవుళ్ళు, వాసు, సన్యాసిరావు, నాగరాజు, నాని, రమేష్, రామరాజు ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీ తీర్మానం ఆమోదం రద్దు చేయాలి

విశాలాంధ్ర - అరకులోయ : ఆదివాసులకు ద్రోహం చేస్తూ బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేరుస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం ఆమోదం చేసిన వైసీపీ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అరకులోయ మండల కమిటీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అరకులోయలో నాలుగు రోడ్ల జంక్షన్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు ద్రోహం చేస్తూ బీసీ (ఏ) లో ఉన్న గిరిజనేతరులైన 40 లక్షల మంది బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేరుస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం ఆమోదించడం ఆదివాసులకు ద్రోహం చేయడమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నన్ను నమ్మండి ఆదివాసులకు అన్యాయం జరగదని మాట్లాడడం హాస్యస్పదంగా ఉందని జీవో నెంబర్ 3 రద్దుచేసి మూడు సంవత్సరాలు గడుస్తున్న కనీసం పట్టించుకోలేదన్నారు. చిత్తశుద్ధి లేని ముఖ్యమంత్రి నమ్మించి ఆదివాసులకు మోసం చేయడమేనని తక్షణమే 28 లక్షల మంది ఆదివాసులకు ద్రోహం చేసే ఆమోదం చేసిన తీర్మానం రద్దు చేయాలని అసెంబ్లీలో ఆదివాసులకు ద్రోహం చేసే ఘోరమైన తీర్మానం ఆమోదం చేస్తుంటే కనీసం గిరిజన ఎమ్మెల్యేలు నోరు విప్పకపోవడం అత్యంత దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. జీవో నెంబర్ 3 రద్దు చేసిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో చింతపల్లి అనంతగిరి కొండలు ప్రైవేటు సంస్థలకు అప్పనంగా అప్పగించిన గిరిజన ఎంపీ, ఎమ్మెల్యేలు కనీసం మాట్లాడకపోవడం చాలా బాధాకరమైన విషయమని గిరిజన ప్రజాప్రతినిధులు ఆదివాసుల పక్షాన ఉంటారా లేదా ఆదివాసి ద్రోహులుగా మిగిలిపోతారా తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అడుగడుగునా ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని తక్షణమే అసెంబ్లీ తీర్మానం ఆమోదాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి గిరిజన సంఘం ఆదివాసులతో కలిసి మరో ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి.బుజ్జిబాబు మండల నాయకులు టి హరి కె.రామారావు నాని బాబు కోగేశ్వరరావు కుమార్ శ్రీను రాము కృష్ణ దేముడు తదితరులు పాల్గొన్నారు.

కట్టుకున్న భర్త వదిలేసాడు, కనిపెంచిన కొడుకులు ప్రేగు బంధాన్ని మరిచారు

విశాలాంధ్ర - అనందపురం : ఇలాంటి కష్టం ఏ తల్లికి రాకూడదు సమాజంలో ఏ తల్లి కూడా ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి ఆ తల్లికి ఎదురయింది కట్టుకున్న భర్త ,కన్న కొడుకులు ఆ తల్లికి వ్యాధి వచ్చిందని తెలియడంతో పట్టించుకోకుండా వదిలేశారు. చివరకు ఆమె చేసేదేమీ లేక కొంతమంది సహాయంతో కొన్నాళ్లు అనాధాశ్రమాల్లోనూ కొన్నాళ్ళు తోబుట్టువులు దగ్గర జీవనం సాగిస్తుంది ఆస్తులున్న వైద్యం లేదు ఆరోగ్య పరిస్థితి ఏమి బాగాలేదు వివరాల్లోకెళ్తే ఆనంద పురం మండలం గిడిజాల పంచాయతీ వేమగొట్టి పాలెం గ్రామానికి చెందిన కోరాడ బంగారమ్మ (50) భర్త అప్పారావు ఇద్దరు కుమారులు అప్పలరాజు అప్పల శ్రీను ఉన్నారు, వివాహం నాటి నుండి భర్త అప్పారావు నిత్యం తాగుడుకు బానిసై భార్య బంగారమ్మ ను వేధిస్తుండేవాడు అయినా భరించి ఇద్దరు పిల్లలు కన్నా ఆ తల్లి కుమారులు ఎదిగొచ్చిన తర్వాత అయినా భర్త ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదు మార్పు వస్తుందని ఆశతో చాలా కాలం జీవనం సాగించింది. గ్రామ పెద్దల వద్ద అనేక సార్లు పంచాయితీలు పెట్టినాను భర్త ప్రవర్తనలో మార్పు రాలేదు. మనో వ్యాధికి వ్యాధికి గురై ఆరోగ్యం క్షీణించింది. ఆరు నెలల క్రితం కడుపులో క్యాన్సర్ ఉన్నట్లు డాక్టర్లు గుర్తించి వైద్యం చేయించమని కుటుంబ సభ్యులకు సూచించారు. తన అక్క నరవ గ్రామానికి చెందిన లంక నూజ్యం ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించింది. ఆదుకోవలసిన కుటుంబ సభ్యులు స్పందించక పోవడంతో అనాధగా అనాధాశ్రమలు దినదిన గండంగా బంగారమ్మ జీవనం సాగిస్తుంది. ఆమె ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా కుటుంబ సభ్యులు ఆమెకు మెరుగైన వైద్యం అందించి, ఆమె మనోవ్యాధనకు గురి కాకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మునగపాకలో భారీ అన్నసమరాదాన

విశాలాంధ్ర - మునగపాక : మండల కేంద్రంలో వినాయక అనుపు కార్యక్రమంలో భాగంగా మెయిన్ రోడ్డు మీద గల కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునగపాకలో ఉన్న ప్రముఖులు రాజకీయ నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంద్రేగుల పరదేశి నాయుడు. చిన్న పాల్గొన్నారు అలాగే అంబేద్కర్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రులలో భాగంగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట సోమ సత్య నారాయణ , ఎంపీపీ మల్ల జయలక్ష్మి, సర్పంచ్ దిమ్మల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు గణపతి అచ్చి నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కోనవల్లి రామ్మోహన్ రావు, పాల్గొన్నారు.

నేడు వరల్డ్ రాబీస్ దినోత్సవం

విశాలాంధ్ర - బెలగాం : ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బగాది జగన్నాథరావు తెలిపారు. రాబీస్ ఆల్ ఫర్ వన్, వన్ హెల్త్ ఫర్ ఆల్ శీర్షికన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రిలో రాబీస్ వ్యాధి గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. కుక్క కాటు జరిగిన వెంటనే దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఎఆర్వీ ఇంజెక్షన్ చేయించుకునే విధంగా అవగాహన పెంచాలని, రాబీస్ వ్యాధి నివారణలో భాగంగా కుక్కలను పట్టే శ్రామికులు, పశుసంవర్ధక శాఖలో పనిచేసే వారందరూ కూడా వారికి దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ప్రోఫీలాక్టిక్ వాక్సినేషన్ తీసుకోవాలని కోరారు.

న్యాయవాదుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అపరిష్కృతంగా ఉన్న న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కోర్టుల సముదాయం వద్ద బుధవారం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టు ల వద్ద ధర్నా నిర్వహించాలని ఐఏఎల్ యిచ్చిన పిలుపు లో భాగంగా చేసిన ధర్నాలో న్యాయవాదులు మాట్లాడుతూ.అనకాపల్లి లో నూతన కోర్టు ల సముదాయం ను నిర్మించాలని, న్యాయ వాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని,డెత్ బెనిఫిట్ రూ.12 లక్షల కు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే లానేస్తం అర్హులైన అందరికీ చెల్లించాలని, న్యాయ వాదుల సంక్షేమ నిధికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిం చవలసిన రూ.75 కోట్లను వెంటనే విడుదల చేయాలని, మహిళలకు వెయిటింగ్ హాల్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. యీ ధర్నా లో న్యాయ వాదులు కె.వి.ఆర్. నాయుడు, బార్ సెక్రటరీ శ్రీనివాస్, ఐఏఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు సుధాకర్, హర శ్రీనివాస్ , మాధవరావు, నూకరాజు, సురేష్ బాబు, కుసుమ, రోజా, శ్రీరామ్మూర్తి, మైఖేల్, నూకరాజు, బి.రమణ, కామేశ్వరరావు, రామారావు, దొమ్మేని అప్పారావు, భూ పతి, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఉత్తర ఉద్యమం

విశాలాంధ్ర- చోడవరం : మాజీ సి.ఎం. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ఏడు కోట్ల ఆంధ్రుల అభిమాని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ "బాబు తో మేము - అక్రమ అరెస్టుని ఖండిస్తున్నాం" అని వ్రాస్తూ ఏ.పి.బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ కో ఆర్డినేటర్ కొమ్మనమంచి నరసింహ మూర్తి ఉత్తర ఉద్యమానికి తెరలేపారు. మండలంలోని గవరవరంలో వారి కార్యాలయంలో సుమారు 100 కు పైగా పోస్టు కార్డుల పై బాబు తో మేము - అక్రమ అరెస్ట్ ఖండిస్తున్నాం అంటూ వ్రాసి, రాజమండ్రి సెంట్రల్ జైల్ స్నేహ బ్లాక్ లో ఉన్న చంద్రబాబు చిరునామా కి పోస్టు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకుడు చంద్రబాబును ఈ వయస్సులో ఇంత ఇబ్బందికి గురి చేస్తున్న వారి పై ప్రతీకారం తీర్చుకునేందుకు తెలుగు ప్రజలు ప్రతీకారంతో రగలిపోతున్నారు అన్నారు. ఉన్నత న్యాయస్థానాల తీర్పును గౌరవిస్తున్నామని, తమ నాయకుడు అక్రమ కేసుల నుండి బయట పడగానే అభిమానులే తగిన గుణపాఠం చెబుతారాన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న నాయకులకు పార్టీ అండగా ఉంటుంది

తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - చింతపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న తెదేపా నాయకులు సుబ్బారావు, అప్పారావు కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని చిలకల మామిడి గ్రామానికి చెందిన కొర్రా సుబ్బారావు ను, అదే క్రమంలో చిన్న గెడ్డ గ్రామానికి చెందిన కే అప్పారావు లను పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి ఆయా గ్రామాలలో వారి స్వగృహాల వద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బారావు, అప్పారావు లు అనారోగ్యాల నుండి త్వరగా కోలుకోవాలని చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రీమల ఆనంద్, నాయకులు ఉమర్, నాగం నాయుడు, మంగు, రామానాయుడు, గణపతి, మంగ్లూ లు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ అనారోగ్యాల బారిన పడిన కార్యకర్తలు మనో నిబ్బరంతో వైద్యం చేయించుకుని త్వరగా కోలుకోవాలని రాబోవు సార్వత్రిక ఎన్నికలకు ఆరోగ్యవంతులుగా పార్టీ పూర్వ వైభవానికి సైనికుల్లా కథలాలని పిలుపునిచ్చారు.

ఘనంగా పవిత్ర సమర్పణ

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో జరుగుతున్న తిరు పవిత్రోత్సవాలలో భాగంగా మంగళవారం. రాత్రి పవిత్ర సమర్పణలు సంప్రదాయంగా జరిగాయి. చందనాచ్ఛాదితుడైన మూలవిరాట్ కి తొలుత పవిత్ర సమర్పణ చేశారు. శ్రీ మహాలక్ష్మీ, గోదాదేవి, లక్ష్మీనారాయణులు మూల వరులకు, దేవేరుల సమేతంగా ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, పరివార మూర్తులకు, ఆళ్వార్ ఆచార్యులకు, ఆలయశిఖరాలకు, ధ్వజ స్తంభంతో పాటు ఆగమాన్ని అనుసరించి అర్చకులు పవిత్రాల సమర్పణ చేశారు. చతుర్వేద పారాయణలు, విశేష హెూమాలు నిర్వ హించారు. ఆస్థానాదార్యులు డాక్టర్ టిపి.రాజగోపాల్ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు, రమణాచార్యులు నేతృత్వంలో ముందుగా పవిత్ర అదివాసం జరిగింది. స్వామి వారిని యానిమల్ హస్బెండరీ కమిషనర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అభిజీత్ మిత్ర ఐఏఎస్. స్వామి వారిని దర్శించుకున్నారు.

గడప గడపకు కార్యక్రమంలో వీధి రోడ్డులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - దేవీపట్నం : మండలంలోని శరభవరం గ్రామ పంచా యితీలో శరభ వరం కమలం పాలెం గ్రామాల్లో వీధి రోడ్డు లకు వైసిపీ నాయకులు శంఖుస్థాపనలు చేశారు. అంతకు ముందు గ్రామంలో గడప గడపకు వైసిపీ కార్యక్రమం నిర్వహించారు. వైసిపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పధకాలను వివరించారు. ఈ సందర్భంగా వైసిపీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో జరగని ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టి ప్రజారంజకమైన పాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమారు నాలుగు వందల మీటర్లు పొడవైన వీధి రోడ్లకు శంఖుస్థావన చేశారు.దేవారం పంచాయితీలో కూడా వీధి రోడ్డు లకు త్వరలో పనులు చెప్పడతామన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి కుంజం మురళీ శీరసం సత్యవేణి సి ఎస్ కన్వీనర్ కందుల బాబ్జి వైస్ ఎం పిపి గారపాటి మురళీ కృష్ణ ఎంపిటీసి తుర్రం జగదీశ్ దొర సర్పంచ్ కొమరం లక్ష్మీ దేవీ కొమరం శ్రీనివాస్ దొర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందనలో ఫిర్యాదుకు స్పందించిన అధికారులు

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ ఏఎల్ పురం మేజర్ పంచాయతీ బిసి కాలనీలో మురుగునీటి కాలువలు ద్వారా నీరు ఎటుపోలేని పరిస్థితిపై ఇటీవల గొలుగొండలో నిర్వహించిన స్పందనలో జిల్లా కలెక్టర్, డీపీవోలకు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఆర్డబ్ల్యూఎస్ జేఈ సుదర్శన గ్రామకార్యదర్శి శ్రీనివాస్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అయితే కాలువలో మురుగునీరు పోయేలా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలా కొలతలు వేసి నిధులకై జిల్లా ఉన్నతాధికారుల నివేదిస్తామని అధికారులు తెలిపారు. స్పందన ఫిర్యాదుపై అధికారులు, వచ్చి పరిశీలించినప్పటికీ , ముగు నీరు పోయెలా, దుర్వాసనలు తగ్గించేలా చర్యలు చేపట్టలేదు. అయి తే నిధులు కొరతతో పనులు జరుతాయా లేదా అని అధికారులు కే నమ్మకం లేకపోవటంతో పాటు పిర్యాదు దారులకు సలహాలు తప్ప పనులు జరగడం లేక పోవటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర - మునగపాక : గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ - 2 సెగ్మెంట్లో హైస్కూలు దగ్గరలో వెళ్ళే రోడ్డు నుండి బైపాస్ రోడ్డు వరకు ఉన్నటువంటి మెటల్ రోడ్డుని సిసి రోడ్డుగా మండల పరిషత్ అభివృద్ధి నిధులు 4,00,000 రూపాయలతో నిర్మించే పనులను ఎంపిపి మళ్ళ జయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వరరావు, యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పిల్లి అప్పారావు, పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జ్ కోనవల్లి రామ్మోహన్రావు, ఎంపీటీసీ- 3 బోదుకుర్తి గణేష్, ఉపసర్పంచ్ పెంటకోట సత్య నారాయణ, గ్రామ సచివాలయ కన్వీనర్ టెక్కలి వీర కొండలరావు, మండల వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డేడ మహేష్, ఆడారి దేవకీ రావు, ఆడారి గణేష్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కార్యకర్తలు శ్రేణులు దృష్టి సారించాలనీ సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు జిల్లా కమిటీ సభ్యులు పూ నేమ్ సత్య నారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలము లోని పెద్ద మట్టపల్లి గ్రామం లో గ్రామ శాఖ సమావేశం తుర్రం బాబూరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వారన్నారు. పెద్దమట్టపల్లి నుండి భూరుగు వాడ రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని ప్రధానంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెట్టి లక్ష్మి సభ్యులు పూనెం జయమ్మ కారం లక్ష్మణ రావు కారం సత్తిబాబు తుదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతులారా ఇప్పటికైనా మేల్కొండి....చక్కెర కర్మాగారం కాపాడుకోండి

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు చెందిన చెరకు రైతులు, కార్మికుల పూర్తి సహకారంతో నడుస్తున్న చోడవరం సహకార చక్కెర కర్మాగారం లో రాజకీయ రా'బందు(వు)'లు, తిన్నింటి వాసాలు లెక్క కట్టే ఇంటి దొంగలు, గాది కింద పంది కొక్కుల్లా చేరి, గాదె (గోవాడ సుగర్స్) ను సర్వ నాశనం చేశారని పలు ప్రజా, రైతు, కమ్యూనిస్ట్ సంఘాలతో పాటు బి.జె.పి.జిల్లా మాజీ అధ్యక్షుడు ఏ.ఆర్.జి.శర్మ ఆరోపిస్తున్నారు. చోడవరం లో బుదవారం విడుదల చేసిన ప్రెస్ నోట్ లో ఈ విధంగా తెలియజేశారు. 1. గతంలో టి.డి.పి. పాలనలో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు హయాంలో రూ.8 కోట్లు అవినీతి జరిగిందని గుర్తించగా, ప్రతిపక్ష నేత ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ లేదు రూ.30 కోట్లు అవినీతి జరిగిందని తెలిపారు. ఇద్దరు రాజకీయ నేతలు వాదోపవాదనలు చేసుకొని గలాటా లు సృష్టించారు తప్ప యధార్ధాన్ని వెలికి తీయలేదు, దోషులను శిక్షించ లేకపోయారన్నారు. 2. విడి పరికరాల కొనుగోళ్ళ లో అవినీతి జరిగిందని, దీనిపై త్రిసభ్య కమిటీ ఇచ్చిన రిపోర్ట్ పై డైరెక్టర్ ఆఫ్ సుగర్స్, కేన్ కమీషనర్ భాధ్యుల పై నేటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదు. 3. ఒంటి కన్ను ముచ్చుల పంపిణీలో కోట్లాది రూపాయలు సబ్సిడీ దుర్వినియోగం అయినట్లు, అప్పటి కేన్ సెక్షన్ అధికారులు అందరూ బాధ్యులు అయినట్లు ప్రాథమిక దర్యాప్తు అధికారులు గుర్తించినను, చర్యలు శూన్యం. 4. ఉద్యోగుల టి.ఏ. బిల్లుల విషయంలో జరిగిన అవినీతి పై యాజమాన్యం చర్యలు లేవు. 5. ఫ్యాక్టరీ లో డమ్మీ ఉద్యోగులు, కార్మికులను గుర్తించాలని, సకాలంలో వేతనాలు అందుకుంటూ దిగువ స్థాయి ఉద్యోగులు, కార్మికులు, చెరకు రైతులకు పెమేంట్లు సకాలంలో చెల్లించకుండా మోసం చేస్తున్న యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో గోవాడ సహకార చక్కెర కర్మాగారం మనుగడ సాగించాలంటే ప్రత్యేకాధికారిగా ఐ.ఏ.ఎస్.ను నియమించాలని కోరుతున్నారు. అవినీతిని ఎత్తి చూపేవారే కానీ, అవినీతి పై ప్రశ్నించే వారు, బాధ్యులను శిక్షించి, రైతాంగం సొమ్ము వెనక్కి తీసుకొచ్చే నాథుడే కరువయ్యాడు అన్నారు. ఇప్పటికైనా రైతులే ఉద్యమించి, సహకార చక్కెర కర్మాగారం కాపాడుకోవలసిన బాధ్యత వహించాలన్నారు.

పునరావాస కేంద్రాలలో అరకొరగా అభివృద్ధి

విశాలాంధ్ర -వి.ఆర్.పురం : మండలములోనీ జీడిగుప్ప గ్రామ కొండరెడ్ల కుటుంబాలకు కేటాయించి నిర్మిస్తున్న ఇళ్ళ కాలనీ అయిన బైరవ పట్నం గ్రామాన్ని బుదవారం సిపిఎం మండల కమిటీ సభ్యులు బృందం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ సుమారు ఎనిమిది నెలలు నుండి గుత్తేదారు పనులు నిలిపి వేశారని. సకాలంలో నిర్మాణ పనులకు బిల్లులు రాక ఇక్కడ అనేకపనులు పెండిగ్ లో నిలిచిపోయినట్లు సిపిఎం బృందానికి అక్కడ ఉన్న నిర్వాసితులు తెలిపారన్నారు. ఇక్కడ మొత్తం 159ఇళ్లకు గాను సింగిల్ 141 డబుల్ ఇళ్ళ 8/18 మొత్తం 159 ఇల్లు నిర్మాణం చేపట్టారు.120ఇల్లు పూర్తి చేసి పెయింటింగ్ వేశారు. అయితే బాత్ రూం లు 70 పూర్తి చేసినట్లు సైట్ సూపర్ వైజర్ సిపిఎం మండల కమిటీ బృందానికి వివారించారు.ఇంకా పూర్తి కావాల్సినవి 89 ఉన్నట్లు తెలిపారు. రోడ్లు , డ్రెయిన్లు కరెంటు , స్మశానం పైప్ లైన్ అంగన్వాడీ , పాఠశాల గుడి కమ్యూనిటీ హాల్ ఇలా అబివృద్ధి పనులు ఇంకా పూర్తి చేయలేదని . వీటన్నిటినీ సకాలంలో నిర్మాణ పనులు చేపట్టి నిర్వాసితులకు ఇవ్వాలనీ వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా భూమికి భూమి కేటాయించి ఉన్న అందులో జామాయిల్ తోట ఉన్నదని వాటిని క్లియర్ చేసి మాకు ప్రభుత్వం చూపిన విధంగా మాకు భూమి అప్ప చెప్పాలని అక్కడి నిర్వాసితులు సీపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్ళ కాలనీలలో మౌలిక సదుపాయాలు ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో చేపట్టలేదని సీపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బైరవ పట్నం లో ఇళ్ళ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి , సర్పంచులు పూనెమ్ సరోజిని వెట్టి లక్ష్మిభాదర్ బాబు సోడి మల్లయ్య ప్రగిల్ల లక్ష్మన్ ప్రవీణ్ నిర్వాసితులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం : హెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షురాలు కుమారి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : బిడ్డలను జన్మనిచ్చిన తల్లులు పసికందులకు తల్లిపాలు పట్టించినప్పుడే ఎదిగే చిన్నారులు ఎటువంటి రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతారని మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కమ్మిడి కృష్ణకుమారి అభిప్రాయ పడ్డారు. దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించిన ఆమె ఇక్కడి పీహెచ్సిలో ప్రసవించిన తల్లులకు పై విధంగా సూచిస్తూ పసికందులకు వైద్యాధికారి పాంగి రాంబాబు ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లులు తల్లిపాలు అందించడం ద్వారా తమ తమ శరీర అందాలు చెదిరిపోతాయన్న అపోహల విషయాలతో పలువురు మహిళలు డబ్బా పాల్లను శిశువులకు అందించేందుకు మొగ్గు చూపుతుంటారని ఫలితంగా డబ్బా పాల వల్ల శిశువులు ఆరోగ్య వంతులుగా ఎదగడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆమె సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్క తల్లులు శిశువులకు తల్లిపాల్లను అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేటట్లు చూడాలని ఆమె అన్నారు. అదేవిధంగా వైద్యుల ద్వారా వ్యాధి నిరోధక టీకాలను తూచా తప్పకుండా ప్రతి ఒక్క తల్లులు తమ తమ పసికందులకు వేయించాలని రాష్ట్ర అధ్యక్షురాలు కృష్ణకుమారి ప్రసవ తల్లులకు చెప్పారు. అనంతరం ప్రసవ తల్లులు శిశువుల ఎదుగుదల వరకు ఎటువంటి వ్యాధులు శోకకుండా ఉండేందుకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహా సూచనలను అందించారు. పసికందులకు రాష్ట్ర అధ్యక్షురాలు కృష్ణకుమారి దుస్తులను పంపిణీ చేయడంపై ఇక్కడి వైద్య సిబ్బందితోపాటు మహిళలు ఆమె ఉదారత భావం పై అభినందించారు. ఈ కార్యక్రమంలో పీ హెచ్ సి ఎం పి హెచ్ ఈ ఓ సౌరి, ఆసుపత్రి సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

పుస్తకాలు విజ్ఞాన కేంద్రాలు

విశాలాంధ్ర - మల్కాపురం : పుస్తకాలు విజ్ఞాన కేంద్రాలని, వీటిని చదవడం వల్ల ప్రపంచం పట్ల ఒక అవగాహన ఏర్పడుతుందని ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ గ్రంథాలయ మేనేజర్ డాక్టర్ ఎస్. పద్మశ్రీ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జరిగిన విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ - పుస్తకాల వల్ల సమాజంలోకి తొంగి చూడగలమని అన్నారు. పుస్తకాలు ఆలోచనలను రేకెత్తిస్తాయని, ఆ ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు దారి తీస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకి కనీసం రెండు పేజీలైన చదవాలని అన్నారు. సమావేశానికి సెయింట్ ఆన్స్ కళాశాల సుపీరియర్ సిస్టర్ జయశీల అధ్యక్షత వహించి మాట్లాడుతూ- పుస్తక పఠనం వల్ల అనేకమంది సాధారణ వ్యక్తులు మేధావులు అయ్యారని, దేశ చరిత్రను మార్చారని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, ప్రముఖ గ్రంథాలయాధికారి డాక్టర్ నరేంద్ర సెయింట్ ఆన్స్ గ్రంథాలయాధికారి శ్రీమతి శిరీష, జాతీయ సేవా పథకం ఇంటర్మీడియట్ ప్రోగ్రాం అధికారి నదియా, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, స్థానిక యువకులు గోపి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ సౌజన్యంతో సెయింట్ ఆన్స్ కళాశాలకు కొన్ని ముఖ్య గ్రంథాలను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మశ్రీని సెయింట్ ఆన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

ఆర్టీసీ కాంప్లెక్స్, బస్సులో బాబుతో నేను

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : చంద్రబాబు నాయుడికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే జగన్ రెడ్డి అక్రమ కేసులు పెడుతు న్నాడని మాజీ శాసనసభ్యులు నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్య నారాయణ ఆరోపించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్లో, బస్సులలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె వెలుగు బస్సు ఎక్కి తాళ్ళపాలెం వరకు ప్రయాణించి, ప్రయాణికులకు చంద్రబాబు నాయుడిపై పెట్టిన అక్రమ కేసులను వివరించారు. 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం, సైకో జగన్ రెడ్డి జైలుకి వెళ్ళడం ఖాయం అని అన్నారు. 2024 ఎన్నికలలో వైకాపా పార్టీని బంగాళా ఖాతంలో కల్పడం ఖాయం అని అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ, యువగళం పాదయాత్రలకూ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని, అది చూసి ఓర్వలేకే అక్రమ కేసులు అని అన్నారు. ఇప్పుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అసలు నిధులు మంజూరు కాకుండా పనులు ప్రారంభం అవ్వని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు పై కేసులు మోపడం జగన్ రెడ్డి సైకోయిజనికి నిదర్శనం అని అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులకు సహకరించిన అధికారులను తప్పకుండా జైలుకి పంపిస్తామని హెచ్చరించారు .19 రోజులు గడుస్తున్నా చంద్రబాబు చేసిన అవినీతి ఏమిటో ప్రభుత్వం దగ్గర సమాధానం లేదనీ అన్నారు.చంద్రబాబు నాయుడి విజన్ ఏమిటో దేశ విదేశాలలో ఉన్న ఐటీ ఉద్యోగులను అడిగితే తెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పచ్చికూర రాము, ఆళ్ళ రామచంద్రా రావు, కాంద్రేగుల సతీష్ కుమార్, ర్యాలీ సత్య రమేష్, సూరి సతీశ్ కుమార్, గ్రైపూరి త్రినాథ్, షేక్ ఖాదర్, ముప్పిడి మణికంత, ఈశ్వరరావు, వేగి సాయి, సేనాపతి బుజ్జి, సింగంపల్లి రాజు, కందువా నాయుడు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మి గణపతి నవరాత్రుల స్వస్తి వాచకం

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం శివారు పి.ఎస్.పేట బ్రాహ్మణ వీధిలో వెంచేసిన శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానం లో నవరాత్రులు ముగింపు సందర్భంగా బుదవారం పూర్ణహుతీ, వండిత సత్కారం, స్వస్తి వాచకం నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్, శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వుట్రేవు శ్యాం ప్రసాద్ తెలిపారు. అనంతరం సాయంత్రం తీరు వీధి ఉత్సవం, స్వామి వారికి చక్ర స్నానం నిర్వహిస్తామని తెలియజేశారు. వేకువ జాము నుండి స్వామి వారికి పంచామృత అభిషేకములు, గంధం. విభూతి, తేనె, పళ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలుతో ప్రత్యేక అబిషేకములు జరిపినట్లు ఆలయ అర్చకులు ఆరవిల్లి శేష సూర్య గోపాలాచార్యులు గోవిందాచార్యులు తెలియజేశారు. లక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 27 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు, దాతల సహకారంతో నవరాత్రుల్లో ప్రతీ రోజూ భారీ అన్న సమారాధన జరిపామన్నారు. ప్రతీ ఏడాది జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి, విశాఖ, హైదరాబాద్ వంటి పట్టణాల నుండి భక్తులు తరలి వస్తారని, శ్రీ లక్ష్మి గణపతి స్వామిని దర్శనం చేసుకుంటే, భక్తులు తలచిన కోర్కెలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని పలు ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చెడి భక్తులు చెబుతుంటారు. స్వామి అనుగ్రహం పొంది సుఖ సంతోషంతో వుండాలి అని కోరుతూ, ఆలయ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ శ్యాం ప్రసాద్ కోరుతున్నారు.

వాడ వాడలా అరోగ్య మేళాలు : జెడ్పీటీసీ అనురాధ

విశాలాంధ్ర - కె.కోటపాడు : ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ల స్థాయిలో వారానికోసారి హెల్త్ మేళాలు నిర్వహించటం జరుగుతుందని, సామాజిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో నిర్వహించే ఈ మేళాలను రొటేషన్ పద్ధతిలో వైద్య కళాశాలలు నిర్వహిస్తాయని స్థానిక జెడ్పీటసీ అనురాధ తెలిపారు. కె.కోటపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అమె ఆయుష్ మేళా కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆనంతరం సూపరెండెంట్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. వైద్య సేవలలో గైనకాలజీ, పెడియాట్రిక్స్, సర్జరీ, ఇఎన్టి, కంటి వైద్యం, మానసిక వైద్యం వంటి స్పెషాలిటీ వైద్య సేవలను అందజేయడం జరుగుతుందన్నారు . బ్లాక్, గ్రామస్థాయిల్లో ఈ కార్యక్రమాన్ని అన్ని సిహెచ్సి, పిహెచ్సి, ఎబిహెచ్ డబ్ల్యుసిలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సునీల్, నందకిషోర్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.